క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హుడాకాంప్లెక్స్: చెట్ల కొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా సోమవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని సరూర్‌నగర్ డివిజినల్ ఇంజినీర్ కె.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. 11కేవీ ప్రజానివాస్, కొత్తపేట ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు. 11కేవీ లక్ష్మీనగర్, విద్యుత్‌నగర్ ఫీడర్ల పరిధిలోని కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిచిపోనుంది.

క్రీడలతో మానసికోల్లాసం



టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కార్తీక్‌రెడ్డి

పహాడీషరీఫ్: క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయని బీఆర్‌ఎస్ యువనేత పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీలోని వాదే ముస్తఫా క్రికెట్ లీగ్ టోర్నమెంట్‌ను ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్తీకరెడ్డి మాట్లాడుతూ.. యువత క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించుకోవాలన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించి మంచిపేరు తెచ్చుకోవాలని కోరారు. క్రీడల కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సైతం లభిస్తాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎక్బాల్ ఖలీఫా, యూసుఫ్‌పటేల్, షేక్ అఫ్జల్, హమీద్, నిరంజన్, యంజాల అర్జున్, రవూఫ్, సయ్యద్ హుస్సేన్ పాల్గొన్నారు.

నేడు తలకొండపల్లిలో ఎమ్మెల్యే పర్యటన

తలకొండపల్లి: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ సోమవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని సూపరింటెండెంట్ శ్యాంసుందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంగాయిపల్లి తండాలో బీటీరోడ్డు నిర్మాణ పనులు, చుక్కాపూర్‌లో పంచాయతీ భవనం, బీటీరోడ్డు పనులు, చెన్నారంలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, ఆమనగల్లు మండలం విఠాయిపల్లి నుంచి చెన్నారం మీదుగా కడ్తాల్ మండలం బాలాజీనగర్ తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శంకుస్థాపన చేయనున్నారని, అనంతరం సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వైకుంఠధామాలను ప్రారంభించనున్నారని తెలిపారు. అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి: లచ్చిరెడ్డి



కార్పొరేటర్ లచ్చిరెడ్డితో నాగిరెడ్డి కాలనీ ఫేజ్- 1 వాసులు

ఎల్‌బీనగర్: కాలనీల్లోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని నాగిరెడ్డి కాలనీ ఫేజ్ -1 కాలనీ వాసులు ఆదివారం కార్పొరేటర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా స్థానికులు కాలనీలోని పలు సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సభ్యులు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిలర్ ప్రత్యేక పూజలు

తుర్కయంజాల్: బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు చిహ్నంగా నిలుస్తుందని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ అన్నారు. ఆదివారం తుర్కయంజాల్‌లోని సినర్జీ హోమ్స్‌లో బోనాల పండుగను పురస్కరించుకుని ఆమె అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, నాయకులు అర్జున్, కాలనీవాసులు పాల్గొన్నారు.

గద్దర్‌కు ఘన నివాళి

ఆమనగల్లు: ఆమనగల్లు పట్టణంలో వివిధ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజాగాయకుడు, తెలంగాణ ఉద్యమ కారుడు గద్దర్‌కు ఘనంగా నివాళులు అర్పించారు. హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై రాజీవ్ చౌరస్తా వద్ద గద్దర్ చిత్రపటాన్ని ఉంచి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజాసంఘాల రాష్ట్ర నాయకులు జంగయ్య, వివిధ రాజకీయ పార్టీల, ప్రజా సంఘాల నాయకులు శివలింగం, శ్రీను, యాదయ్య, మహేశ్, హఫీజ్, ప్రసాద్, మల్లేశ్‌నాయక్, పరమేశ్, పురుషోత్తం, శంకర్, బీమయ్య, కిరణ్ తదితరులు ఉన్నారు.

కడ్తాల్ మండల కేంద్రంలో..

కడ్తాల్: ప్రజాగాయకుడు గద్దర్ చిత్రపటానికి ఆదివారం డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఉద్యమంలో ఆయన పోషించిన పాత్రను స్మరించుకున్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, నాయకులు రాంచందర్‌నాయక్ ఉన్నారు.

‘సంక్షేమ’ం ఏదీ?

పెచ్చులూడిపడుతున్న గోడలు.. తలుపులు సరిగ్గా లేని బాత్‌రూమ్‌లు.. ఇరుకిరుకు గదులు.. వర్షాలకు కురుస్తున్న భవనాలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల పరిస్థితి ఇది. మండలంలోని నేదునూరు ఎస్సీ బాలుర హాస్టల్‌ను ఆదివారం ‘సాక్షి’ విజిట్ చేయగా, ఎన్నో అపరిష్కృత సమస్యల నడుమ భారంగా ఉంటున్న విద్యార్థులు కనిపించారు.

- ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో వసతులు నిల్
- ఇబ్బందుల్లో విద్యార్థులు
- వర్షాలకు ఉరుస్తున్న భవనం
- ఎస్సీ బాలుర వసతి గృహం దుస్థితి



శిథిలావస్థలో నేదునూరు ఎస్సీ బాలుర వసతి గృహం

సాక్షి విజిట్

కందుకూరు: ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అరకొర వసతులతోనే నెట్టుకొస్తున్నారు. మండలంలోని నేదునూరు పరిధిలోని ఎస్సీ బాలుర వసతి గృహం పాత భవనంలోనే కొనసాగుతోంది. హాస్టల్‌లో మొత్తం 80 మంది విద్యార్థులకు గాను ఆదివారం సాక్షి విజిట్ చేసిన సందర్భంగా 65 మంది విద్యార్థులు ఉన్నారు. వర్షాలకు గోడల్లోకి చెమ్మ రావడంతో గోడలను ముట్టుకుంటే కరెంట్ షాక్ కొట్టుతుందని విద్యార్థులు వాపోతున్నారు. ఒక గదికి రేకులు పగలడంతో పైన ప్లాస్టిక్ కవర్ ఏర్పాటు చేసి తాత్కాలికంగా నడిపిస్తున్నారు. మరోపక్క మరుగుదొడ్లు, స్నానపు గదుల్లో బండలు కుంగిపోగా, వాష్‌బేసిన్ మరమ్మతులకు గురైయ్యాయి. గదుల కిటికీలకు చెదలు పట్టి పాడైయ్యాయి. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి భవనానికి మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.



వసతి గృహంలో చెమ్మతో ఉన్న గోడ



హాస్టల్‌లో పాడైన కిటికీలు

అంగడిలో సౌకర్యాలు కల్పించాలి



అంగడిని పరిశీలిస్తున్న సంఘం ప్రతినిధులు

కందుకూరు: గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటీ ఆదివారం కందుకూరు చౌరస్తాలో కొనసాగుతున్న అంగడిని తనిఖీ చేసింది. సౌకర్యాలను పెంపకందార్లు, వ్యాపారస్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లేష్ మాట్లాడుతూ.. గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం అంగళ్ల సర్వే పిలుపులో భాగంగా ఇక్కడ సర్వే చేపట్టామన్నారు. కందుకూరు పంచాయతీ అంగడి వేలం పాట నిర్వహించి లాభపడుతున్నా, కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. సరైన స్థలం లేదని, తాగునీరు, మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవని, విశ్రాంతి కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయలేదన్నారు. అన్ని వసతులు కల్పించేలా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీశైలం, జిల్లా ఉపాధ్యక్షుడు పెంటయ్య, సహాయ కార్యదర్శి మల్లేష్, సభ్యులు పాలేశ, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీర్చడం హర్షణీయం



అన్నదానం చేస్తున్న సభ్యులు

హుడాకాంప్లెక్స్: ‘రెడీ టూ సర్వ్ ఫౌండేషన్’ వారు అన్నదానం చేస్తూ ఎంతో మంది నిరుపేదల ఆకలిని తీర్చడం హర్షణీయమని డా.విజయభాస్కర్, సినీ నటులు, నిర్మాత శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. సరూర్‌నగర్‌కు చెందిన పెద్ది శంకర్ రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఉస్మానియా ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఫౌండర్ శంకర్, శివచైత్య, బీటీ నాయుడు, లక్ష్మణ్, నవీన్, ప్రవీణ్, రాజు, రమేష్, నితిన్, రాము, ప్రశాంత్ పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

మేయర్ చిగురింత పారిజాత



బడంగ్‌పేట్‌లో మొక్కలు నాటుతున్న పారిజాత

బడంగ్‌పేట్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని బడంగ్‌పేట కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత అన్నారు. ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని 20వ డివిజన్‌లోని భీమిడి కాలనీ, షిరిడి ఎన్‌క్లేవ్ కాలనీల్లో మేయర్ పారిజాత స్థానిక కార్పొరేటర్ పి.సుదర్శన్‌రెడ్డితో కలిసి పర్యటించారు. ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కాలనీల్లో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చెట్లే మానవాళికి వాయువును అందిస్తున్నాయని, వాటిని మనం పెంచి పెద్ద చేసి పర్యావరణానికి పాటుపడుదామని చెప్పారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, మహిళలు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని పాతకోట తండాకు చెందిన ప్రశాంతికి రూ.30,500, చీపునుంతలకు చెందిన మల్లయ్యకు రూ.13,000 సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. ఆదివారం హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లలిత, గౌడసంఘం తాలూకా కన్వీనర్ అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాధాకృష్ణ ట్రస్ట్‌కు బియ్యం విరాళం

కడ్తాల్: మండల పరిధిలో విశేష సేవలందిస్తున్న జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్‌కు చల్లంపల్లి గ్రామానికి చెందిన రాములు, మండల కేంద్రానికి చెందిన మహేశ్ ఆదివారం 5 క్వింటాళ్ల బియ్యాన్ని విరాళంగా అందజేశారు. ఎంపీటీసీ ప్రియా రమేశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సేవ్యానాయక్, పాండు, శ్రీను, అంజి, కృష్ణ, శంకర్, రాజు, జైపాల్, శ్రీకాంత్, నక్రు ఉన్నారు.

వాస్కులర్ సర్జరీపై అవగాహన

యాచారం: మండలంలోని మాల్ కేంద్రంలో ఆదివారం కేర్, పీపుల్స్ ఆస్పత్రుల ఆధ్వర్యంలో వాస్కులర్ సర్జరీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. వాస్కులర్ సర్జన్ డాక్టర్ నిషాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో మాల్ కేంద్రంలో దాదాపు 5 కిలోమీటర్ల ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ నిషాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు ఎవరికైనా ప్రమాదం జరిగినా, డయాబెటిస్ అధికమై కాళ్లు తీసివేయడం జరుగుతుంది. అలా చేయకుండా వాస్కులర్ సర్జన్ దగ్గరకు వెళ్లినట్లయితే కాళ్లు తీసేయకుండా కాపాడుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో నల్లవెల్లి సర్పంచ్ రాజు, ఉప సర్పంచ్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థికి చేయూత

తలకొండల్లి: మండలంలోని లింగరావుపల్లికి చెందిన వరలక్ష్మి నీట్ (లాంగ్‌టర్మ్ కోచింగ్)లో ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే 2వ ర్యాంక్ సాధించింది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండటంతో పై చదువులు చదవడం ఇబ్బందిగా మారింది. మండల కో ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్ సహకారంతో జెడ్పీటీసీని కలిసి పరిస్థితి వివరించింది. జెడ్పీటీసీ వెంకటేష్.. వరలక్ష్మి చదువు కోసం అయ్యే ఖర్చును ట్రస్టు ద్వారా భరిస్తానని భరోసా ఇచ్చారు. ఆదివరలక్ష్మికి రూ.25,000 చెక్కును సింగిల్‌విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఇమ్రాన్, సింగిల్‌విండో డైరెక్టర్ శేఖర్, రవి, లింగంయాదవ్, సాయినాయక్, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి..

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన మల్లయ్య (70) అనారోగ్యానికి గురై ఆదివారం మృతిచెందాడు. బీఆర్‌ఎస్ సీనియర్ నేత రేణురెడ్డి, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. తదుపరి వ్యక్తిగతంగా రేణురెడ్డి రూ.3000, చంద్రశేఖర్‌రెడ్డి రూ.2500, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య రూ. 2000 ఆర్థిక సహాయన్ని అందజేశారు. కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గో పాదయాత్రను విజయంతం చేయండి



గోవుకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

హుడాకాంప్లెక్స్: గో పాదయాత్ర విజయవంతం కావాలని సరూర్‌నగర్ బంగారు మైసమ్మ ఆలయ ఫౌండర్ ట్రస్టీలు ఆకుల అరవింద్ కుమార్, బేర బాలకిషన్‌లు ఆకాంక్షించారు. ఆవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరుతూ అఖిల భారత గో సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రలో ఆదివారం వారు పాల్గొని గోవుకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అఖిల భారత గో సేవా సమితి అధ్యక్షుడు బాలకృష్ణగౌడ్ సికింద్రాబాద్ మహంకాళి ఆలయం నుంచి తిరుపతి అరుణాచలం వరకు పాదయాత్ర నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గోసేవ సభ్యులు నోముల కబీర్‌దాస్‌గౌడ్, బంటి, వేణు, సాయి పాల్గొన్నారు.

స్థలం కేటాయించాలని తీర్మానం



సమావేశంలో పాల్గొన్న రెడ్డి జేఏసీ నాయకులు

మీర్‌పేట: మహేశ్వరం నియోజకవర్గంలో రెడ్డి భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని రెడ్డి జేఏసీ నాయకులు కోరారు. ఆదివారం మీర్‌పేటలో రెడ్డి నియోజకవర్గ స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెడ్డి భవనం నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డిని త్వరలోనే కలిసి వినతి పత్రం అందజేయాలని తీర్మానం చేసినట్లు నియోజకవర్గ అధ్యక్షుడు బొర్ర సురేందర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో జేఏసీ ప్రధాన కార్యదర్శి కొండా రవీందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, మాధవ్‌రెడ్డి, ఆర్.మోహన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, మహిపాల్‌రెడ్డి, సుమన్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి



ర్యాలీ నిర్వహిస్తున్న గౌడసంఘం నాయకులు

గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్

కడ్తాల్: గౌడ కులస్తులందరూ ఐక్యతతో ముందుకు సాగి తమ హక్కులను సాధించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్ అన్నారు. మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి.. కందుకూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి తరలివెళ్లారు. రాష్ట్ర ప్రభుత్వం గౌడ, గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. గౌడ కులస్తులు అన్ని రంగాల్లో రాణించేందుకు ఐక్యతతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ గణేశ్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, తిరుపతి, రాములుగౌడ్, సుమన్‌గౌడ్, యాదయ్యగౌడ్, లింగం గౌడ్, శేఖర్‌గౌడ్, జంగయ్యగౌడ్, యాదయ్యగౌడ్, వినోద్‌గౌడ్, నరేశ్, సుధాకర్‌గౌడ్, నారాయణగౌడ్, శ్రీరాములుగౌడ్, రమేశ్‌గౌడ్, అనిల్, జగదీశ్ తదితరులు ఉన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటా



మాట్లాడుతున్న రాఘువేందర్‌రెడ్డి

కాంగ్రెస్ సీనియర్ నేత రాఘవేందర్‌రెడ్డి

ఆమనగల్లు: కాంగ్రెస్‌పార్టీ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి అన్నారు. మాడ్గుల మండలం ఇర్విన్, దిల్వార్‌ఖాన్ పల్లి, నర్సంపల్లి, చౌటకుంటతండా, చెట్లగుట్టతండాలో ఆదివారం సుంకిరెడ్డి రాఘువేందర్‌రెడ్డి పర్యటించారు. ఆయా గ్రామాలలో మృతిచెందిన పలువురు కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులను పరామర్శించి వ్యక్తిగతంగా ఆర్థికసాయం అందించారు. అలాగే వివిధ ప్రమాదాల్లో గాయపడిన పలువురికి ఆర్థికసాయం అందించారు. చౌటకుంటతండాలో ఆర్‌ఓ ప్లాంటు ఏర్పాటుకు, హనుమాన్ గుడి నిర్మాణానికి సహకరిస్తామని రాఘువేందర్‌రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాయకులు యాదయ్య, శ్రీను, దళపతిగౌడ్, మల్లేశ్‌గౌడ్, రవినాయక్, సురేశ్, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పట్టవా?

కాంగ్రెస్ నేత మల్లారెడ్డి



సమస్యలు తెలుసుకుంటున్న మల్లారెడ్డి

బడంగ్‌పేట్: ఏళ్ల తరబడి కాలనీలు సమస్యలతో సతమతమవుతుంటే స్థానిక కార్పొరేటర్ పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధి అల్మాస్‌గూడలోని 24వ డివిజన్‌లోని విశాఖనగర్ ఫేస్-2, ఆర్‌వీఆర్ కాలనీల్లో మల్లారెడ్డి కాలనీవాసులతో కలిసి పర్యటించారు. కాలనీల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఆరోపించారు. ఎల్‌ఆర్‌ఎస్ పేరుతో అధికారులు ఇంటి యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారే తప్ప, కనీస వసతులు మాత్రం కల్పించడం లేదని మండిపడ్డారు. కాలనీల అభివృద్ధి స్థానిక బీఆర్‌ఎస్ కార్పొరేటర్ పట్టించుకోకపోవడం లేదని విమర్శించారు. డ్రైనేజీ, వాటర్, అంతర్గత బీటీ, సీసీ రోడ్లు, విద్యుత్ లైట్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అ‘పూర్వ’ సమ్మేళనం



బాలాపూర్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు

బడంగ్‌పేట్: బడంగ్‌పేట కార్పొరేషన్‌లోని బాలాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994-95 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆదివారం సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా 28 సంవత్సరాల తరువాత కలుసుకొని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. స్నేహితుల దినోత్సవం రోజున ఇలా కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. చదువు, ఆటలు, పాటలు, క్రమశిక్షణ నేర్పిన పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తీర్మానం చేసుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల్లో గిరీష్, శ్రీరాములు, రవికుమార్, శ్రీరాములు, బాల్‌రాజ్, అనిత, ఊర్మిళ, కల్యాణి, విజయ, ఉమేష్, ప్రేమ్‌కుమార్, వెంకట్, రామచందర్, బీరప్ప, శ్రీను, రవి, సుందర్, కరుణ, హేమలత, అనిత, అరుంధతి, ఉమా తదితరులున్నారు.

అభివృద్ధికి సహకరించాలి: ఎమ్మెల్యే



కాలనీవాసులతో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

లింగోజీగూడ: అభివృద్ధి పనుల నిర్వహణకు కాలనీల ప్రజలు సహాయ సహకారాలు అందించాలని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కోరారు. హయత్‌నగర్ డివిజన్ పరిధిలోని గ్రీన్‌వుడ్ కాలనీ, కమర్షియల్ టాక్స్ కాలనీ, వాసవీ ఎన్‌క్లేవ్, బ్లడ్ బ్యాంక్ కాలనీ వాసులు ఆదివారం ఎమ్మెల్యేను తన క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ కాలనీల్లో చిన్నపాటి వర్షానికే వరద నీరు చేరుతోందని తెలిపారు. దీంతో వెంటనే ఎమ్మెల్యే వాటర్ వర్క్స్ మేనేజర్ వినోద్‌ను తన కార్యాలయానికి పిలిపించి సమస్యను పరిష్కరించాలని కోరారు. సుమారు 1300 మీటర్ల ట్రంక్ లైన్ ఏర్పాటు చేస్తే ఆయా కాలనీల్లో వరద నీటి సమస్య పరిష్కారం అవుతుందని ఎమ్మెల్యేకు వాటర్ వర్క్స్ మేనేజర్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

45 ఏళ్లుగా చెదరని స్నేహం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1983-84 సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసిన విద్యార్థులు. వివిధ వృత్తుల్లో స్థిరపడి ఇతర ప్రాంతాల్లో ఉంటూ పలువురు తాత, అమ్మమ్మ, నాయనమ్మలైనా ఆనాటి స్నేహ బంధాన్ని వదిలిపెట్టలేదు. ఫ్రెండ్‌షిప్ డే, మహిళా దినోత్సవ వేడుకలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తూ స్నేహితులందరూ కలుసుకుంటున్నారు. ఆదివారం ఫెండ్స్‌షిప్ డేను వేడుకలు జరుపుకున్నారు. రోజంతా ఆడుతూపాడుతూ గడిపారు. కార్యక్రమంలో అనిత, వసుంధర, రేణక, సుజాత, శోభ, గ్లోరి, వీరమణి, సునీత, అన్నపూర్ణ, పాల్గొన్నారు.

సార్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



మీర్‌పేట: జయంతి వేడుకల్లో పాల్గొన్న విక్రంరెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు



మహనీయుల పుస్తకాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

మీర్‌పేట: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మీర్‌పేట కార్పొరేషన్ 27వ డివిజన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతిచారి డిమాండ్ చేశారు. ఆదివారం జయశంకర్ 89వ జయంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్వరాష్ట్ర సాధనకు జయశంకర్ తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేస్తూ, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. అనంతరం మహనీయుల పుస్తకాలను ఆవిష్కరించి స్థానికులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లక్ష్మణచారి, శ్రీనివాసచారి, శ్రీనివాసచారి, వెంకటాచారి, రాజుచారి, నాగాచారి, శివకుమార్‌చారి, భాస్కర్‌చారి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో..

మీర్‌పేట: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బాలాపూర్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి మీర్‌పేట కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎనుగుల అనిల్‌యాదవ్, బీరప్ప, రవినాయక్, నాయకులు రాజు, భూపేష్‌గౌడ్, సుదర్శన్, కృష్ణ పాల్గొన్నారు.